

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 28 ఏప్రిల్ 2025 పేజీలు : 04


# కాంగ్రెస్ నాయకుడు దారుణ హత్య

**- ఇన్నోవా వాహనాన్ని టిప్పర్‌తో ఢీ కొట్టి వేటకొడవళ్ల తో దాడి - గుంతకల్లు సమీపంలోని రైల్వే వంతెన వద్ద ఘటన - పాత కక్షలే కారణమని సమాచారం**





హత్యకు గురైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిప్పగిరి లక్ష్మినారాయణ , లక్ష్మినారాయణ (ఫైల్‌ఫోటో)

**గుంతకల్లు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

కర్నూలు జిల్లా చిప్పగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంఆర్‌పిఎస్ నేత చిప్పగిరి లక్ష్మినారాయణ ఆదివారం మధ్యాహ్నం దారుణ హత్యకు గురయ్యారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో గుంతకల్లు నుండి సొంతూరు చిప్పగిరికి వెళుతుండగా గుంతకల్లు రైల్వే వంతెన వద్ద ప్రత్యర్థులు అశోక్ లేలాండ్ టిప్పర్‌తో వాహనాన్ని ఢీ కొట్టారు. ముందస్తు పథకం ప్రకారం అక్కడే మాటు వేసి వున్న ఎనిమిది మంది గుర్తు తెలియని వ్యక్తులు కారు అద్దాలు ధ్వంసం చేసి లక్ష్మినారాయణను కారులో నుండి బయటకు లాగి వేట కొడవళ్లతో కిరాతకంగా నరికి చంపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్లు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే కారు నడుపుతున్న లక్ష్మినారాయణ కుమారుడు వినోద్‌తో పాటు మరో ముగ్గురు స్వల్పగాయాలతో బయటపడ్డారు. కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా వుండగా గత 19ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కెడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ వైకుంఠం శ్రీరాములు దంపతుల హత్య కేసులో లక్ష్మినారాయణ ముద్దాయిగా వున్నాడు. పాత కక్షలే హత్యకు దారి తీసినట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు.



నుజ్జునుజ్జు అయిన వాహనం

**ప్రాణహాని ఉందని హోం మంత్రికి ఫిర్యాదు :**

ప్రత్యర్థుల నుండి తనకు ప్రాణహాని వుందని తనకు బందోబస్తు కల్పించాలని కోరుతూ లక్ష్మినారాయణ రాష్ట్ర హోం మంత్రి అనితకు నెలన్నర క్రితమే విన్నవించినట్లు ఆయన అన్న కుమారుడు కరెంట్ గోవింద్ వాపోయాడు. అయినా పోలీసులు సరైన చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించాడు.

**దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా :**

హత్యకు గురైన లక్ష్మినారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏరియా ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. లక్ష్మినారాయణ హత్య జరిగిన విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదివారం రాత్రి గుంతకల్లుకు చేరుకుని ధర్నా చేస్తున్న దళిత సంఘాల వారితో మాట్లాడుతూ లక్ష్మినారాయణ హత్య విషయమై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్‌పి హామీ ఇచ్చారు.

# కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల దశ మారింది ..!

## మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

**మడకశిర టౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

ఎన్నికల్లో హామీ మేరకు వేట నిషేధ సమయంలో రూ. 20,000 సాయం విడుదల... 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి.. మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించిన ఘనత ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు దక్కిందన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి.. విడుదల చేయడం జరిగిందన్నారు. దీనివల్ల 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. మత్స్యకార గ్రామాలకు గ్రామాలు టీడీపీకి అండగా నిలబడ్డాయి. వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం ధ్యేయం అన్నారు. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. ప్రజలందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు ,గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా? 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేటనిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతి ని ప్రవేశ పెట్టిందన్నారు. 20142019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టాము. అంతే కాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చామన్నారు. రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నా మన్నారు .మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నామన్నా రు.వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నా మన్నా రు.ఖచేపల ఎగుమతుల్లో ఏపీ టాప్ రాష్ట్రంలో 555 మత్స్య కార గ్రామా లున్నాయి. చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందువరుసలో ఉందన్నారు. దేశంలో ఉత్పత్త య్యే మత్స్యసం పదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉంటోంద న్నారు. ఏపీ నుంచే 32 శాతం మత్స్య సంపద ఎగుమ తులు జరుగుతున్నాయి. మత్స్య ఉత్ప త్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలున్నాయి. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తినాలన్నారు. మనుషుల్లో తెలివితేటలు, పిల్లల మెదడు చురుకుగా పనిచేయాలంటే చేపలు తినాలన్నారు.



ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

# 12 న వైస్ చైర్మన్ పై అవిశ్వాసం

**- టిడిపి ఎత్తుకు వైసీపీ కౌంటర్ వ్యూహం - దీపికా ఆధ్వర్యంలో అంతర్గత సమీక్ష**



దీపికా వేణు రెడ్డి నేతృతంలో అంతర్గత సమీక్ష సమావేశ దృశ్యం

**హిందూపురం ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపల్ వైస్ చైర్మన్ జేబీవుల పై అవిశ్వాసం మే 12వ తేదీన నిర్వహించేందుకు అధికారికంగా రంగం సిద్ధమైంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నుంచి మున్సిపల్ కౌన్సిలర్లకు నోటీసులు అందాయి. 12న జరగనున్న అవిశ్వాసం తీర్మానంపై చర్చించేందుకు హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. మొత్తం 38 మంది మున్సిపల్ కౌన్సిలర్ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ నుంచి కేవలం ఆరుగురు కౌన్సిలర్లు మాత్రమే గత ఎన్నికల్లో గెలుపొందగా వైసీపీ నుంచి 30 మంది విజయం సాధించారు. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ సహా వైసీపీ నుంచి టిడిపిలోకి 12 మంది పార్టీ ఫిరాయించిన విషయం తెలిసిందే. ఇటీవలే మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని టిడిపి కైవసం చేసుకోగా ఇప్పుడు ఇద్దరు వైసిపి మున్సిపల్ వైస్ చైర్మన్ లపై టిడిపి ఫోకస్ పెట్టింది.

ఈ నెలతో నాలుగేళ్ల పదవి కాలం పూర్తయిన మొదటి వైస్ చైర్మన్ జబీవుల్లా ను ఆ పదవి నుంచి అవిశ్వాసంతో దించి వైసీపీ నుంచి ఫిరాయించి ప్రస్తుతం టిడిపిలో చేరిన ఇర్షాద్ ను కూర్చోబెట్టాలని నిర్ణయించారు. ఇదిలా ఉండగా టిడిపి ఎత్తు లను చిత్తు చేసేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి నేతృత్వంలో స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం అంతర్గత సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వైస్ చైర్మన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి తోపాటు సీనియర్ కౌన్సిలర్ మద్దన జయప్ప, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆసిఫ్ తదితర 14 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. అవిశ్వాస తీర్మానం వీగిపోయేలా చేయాల్సిన వ్యూహం గురించి సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఉన్న వైసిపి కౌన్సిలర్లు చేజారిపోకుండా చేయాల్సిన ప్రణాళికలను, అధికార టిడిపి నుంచి వైసిపి కౌన్సిలర్లకు నయానా, భయానా లేదా ప్రలోభాలకు లొంగకుండా ఏమి చేయాలి అన్న అంశం కూడా మాట్లాడుకున్నట్లు తెలిసింది. అయితే అవిశ్వాసం తీర్మానం నెగ్గాలంటే నిబంధనల మేరకు 26 మంది కౌన్సిలర్లు అనుకూలంగా ఓటు వేయాల్సి ఉంటుంది. ఇరవై ఒక్క కౌన్సిలర్ల మద్దతు మాత్రమే ఉన్న టిడిపికి అది సాధ్యమేనా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. చైర్మన్ ఎన్నిక సమయంలో వైసిపి కౌన్సిలర్లను కొనుగోలు చేసిన విధంగా అధికార పార్టీ అన్ని రకాల ప్రయత్నాలు చేసి ఇప్పుడు కూడా వైసిపి లోని మరికొందరు కౌన్సిలర్లను కొనుగోలు చేస్తుందా అన్నది ఉత్కంఠ గా మారింది.

# అందరి కళ్లూ చంద్రబాబు పైనే

**- ఆర్‌డిటి సమస్యపై కేంద్రం పెద్దలను ఒప్పించే శక్తి చంద్రబాబుకే ఉందంటున్న జనం**

**- పవన్ కళ్యాణ్, సత్య కుమార్ కూడా జతకట్టాలి**

**- ఆర్‌డిటికి విదేశీ నిధులు ఆగిపోవడంతో అనంతలో ఆక్రోషం - ఆందోళనకు సన్నాహాలు**











**అనంతపురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర , తెలంగాణ లోని పలు జిల్లాల్లో ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ( ఆర్డిటి) ప్రతి సంవత్సరం జరిగే కోట్లాది రూపాయల అభివృద్ధి, సంక్షేమ , సేవ కార్యక్రమాలు శాశ్వతంగా ఆగిపోనున్నాయి.. ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులషన్ ఆక్ట్ కింద విదేశీ నిధులు ఆర్డిటి సంస్థకు వచ్చేందుకు ఈ ఏడాది కేంద్రం అనుమతి నిరాకరించడంతో ఆర్డిటి సంస్థ చిక్కుల్లో పడింది. విదేశాల నుంచి దాతలు, వివిధ సంస్థల నుంచి వచ్చే విదేశీ నిధులు ఆగిపోతే ఆర్డిటి సంస్థ పై ఆధారపడి పనిచేస్తున్న ఎన్నో పథకాలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. రెండు రోజుల కిందట కొట్లాది రూపాయల ఖర్చుతో పేద మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత చదువులు చదివించే పథకానికి ఆర్డిటి నిలుపుదల ఈ ఒక్క నిర్ణయంతోనే ఎందరో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.. మంచి వైద్య సేవలందిస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన బత్తలపల్లి, కళ్యాణ్ దుర్గం లాంటి ఆర్డిటి హాస్పిటల్స్ ను కూడా నిలిపివేసే ప్రమాదం కనిపిస్తోంది. ఈ విధంగా ఆర్డిటి తరపున ఎన్నో సంక్షేమ, అభివృద్ధి, సేవా కార్యక్రమాలు ఆగిపోతే అనంతపురం లాంటి వెనుకబడిన జిల్లాల పరిస్థితులు అధ్వానంగా తయారయ్యే అవకాశం ఉంది. విదేశీ నిధులు ఇక్కడ ఆర్డిటికి రాకుండా నిలుపుదల చేస్తే ఆ సంస్థ నేపాల్, శ్రీలంక లాంటి మరో దేశంలో అడుగు పెట్టే ప్రమాదం ఉంది అని చర్చ నడుస్తోంది.ఒక మతాన్ని ప్రోత్సహిస్తుందని కేంద్ర ప్రభుత్వానికి అంది న ఫిర్యాదు మేరకు విదేశీ నిధులు ఆ సంస్థకు రాకుండా కేంద్రం నిలుపుదల చేసినట్లు ఆ ఆరోపణలు వస్తున్నాయి. ఎక్కడైనా కిందిస్థాయిలో ఒకరిద్దరు సిబ్బంది తప్పు చేసి ఉంటే మొత్తం సంస్థ పైనే నింద వేయడం కరెక్ట్ కాదని అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఆర్ డి టి సంస్థ సంస్థ ఎలాంటిది అంటే అన్ని పార్టీలు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, ఎన్జీవోలు ఇతర సంస్థలన్నీ ముక్తకంఠంతో మంచి సంస్థని, మతాన్ని ప్రోత్సహించలేదని , కరువు జిల్లాల్లో ఆర్‌డిటి సేవలు అపారం అని ముక్తకంఠంతో చెబుతారు. చివరకు అధికారంలో ఉన్న తెలుగు తమ్ముళ్లు, టిడిపి తరఫున గెలుపొందిన ప్రజా ప్రతినిధులను కూడా అంతర్గతంగా ఆ పార్టీ ముఖ్యులు అడిగితే గుడ్ సర్టిఫికెట్ ఇస్తారు. జిల్లాకు చెందిన బిజెపి, జనసేన నేతలు కూడా ఆర్డిటి చేస్తున్న కృషిని అభినందిస్తారు. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డిటి నీ సమస్యను గట్టెక్కించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి తరఫున కూటమి ప్రభుత్వంలో ఉన్న మంత్రి సత్య కుమార్ లాంటి వాళ్ళు నడుం బిగించి కేంద్రం పెద్దలను ఒప్పించేందుకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని ప్రజల్లో బలంగా అభిప్రాయం అవుతోంది. ఇందుకు కూటమి ప్రభుత్వంలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లాలి. సింధూ నది లేకపోతే పాకిస్తాన్‌కు ఏ విధంగా ఇక్కట్లు పడుతుందో ఆర్డిటి పనులు కొనసాగకపోతే ఉమ్మడి అనంతపూర్ జిల్లా కూడా ప్రమాదం లోపడి వివిధవర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడే అవకాశం కనిపిస్తోంది. ఆర్డిటి సమస్య ను సీఎం దృష్టికి తీసుకెళ్తామని ఇప్పటికే ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు తదితర ఎమ్మెల్యేలు ప్రకటించారు. ఆర్డిటిపై సీఎం చంద్రబాబు, ప్రధాన మోడీ స్పందించి తగిన న్యాయం చేయాలని అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి లేఖలు రాశారు. సిపిఐ, సిపిఎం పార్టీలు, ఇతర ప్రజా సంఘాలు ఆర్డిటివి విషయంలో రాజకీయాలకతీతంగా పోరాడేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా సోమవారం అన్ని పార్టీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించేందుకు సిపిఐ సన్నాహాలు చేస్తోంది. ఈ పరిస్థితుల్లో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఈ విధంగా స్పందిస్తారని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆర్డిటీ వ్యవస్థాపకుడు, దివంగత విన్సెంట్ ఫెర్రర్ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలపాలిట దేవుడు. జిల్లాలో ఎన్నో గ్రామాల్లో ఆర్డిటి తరఫున తనదైన శైలిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసి పేరు ప్రఖ్యాతులు గడించారు. అనంతపురం జిల్లాతోపాటు ఆంధ్ర, తెలంగాణ జిల్లాల్లో పలు ప్రాంతాల్లో ఆర్డిటి సేవ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తరిస్తూ వచ్చింది. ప్రభుత్వం చేయలేని పనులు కూడా ఆర్డిటి సంస్థ చేసి పేద మధ్య తరగతి ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది. ఆర్డిటి వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్ మనకు దూరమైన ఆర్డిటి సేవా కార్యక్రమాలు ఆగలేదు. సేవా, అభివృద్ధి కార్యక్రమాలు ఆర్డిటి సంస్థలో పనిచేసే అంకితభావంతో ఉన్న ముఖ్యులు, ప్రతినిధులు, సిబ్బంది ముందుకు తీసుకువస్తున్నారు. ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మంచో ఫెర్రర్ , ఇతర ఆర్డిటి డైరెక్టర్లు, వివిధ స్థాయిలో ఉన్న ప్రతినిధులు ఎంతో కృషి చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ వస్తున్నారు. కరువు పీడిత రాయలసీమ ప్రాంతంలో, తెలంగాణ లోని ఆరు జిల్లాల్లో సేవలందిస్తున్న 55 ఏళ్ల చరిత్ర కలిగిన రూరల్ డెవెలప్మెంట్ ట్రస్ట్ సేవలకు కేంద్ర ప్రభుత్వం మంగళవాడే రీతిలో అడ్డంకులు సృష్టించడం విమర్శలకు తావిస్తోంది.ఇప్పుడు లైసెన్స్ పునరుద్ధర ణ ఆపివేయడంతో నిధుల వినియోగం పై ప్రభావం పడింది. ఏడాదికి సగటున 500 కోట్లకు పైగా బడ్జెట్ ఉండేది అని తెలియ వచ్చింది. గత రెండేళ్ల నుంచి వచ్చే విరాళాలపై కేంద్రం నిషేధం విధించడంతో ఆర్డీటీ కీలక విభాగాల్లో విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, పర్యావరణం, పొదుపు సంఘాలు, గ్రామీణ క్రీడలు, పారా ఒలింపిక్స్, దివ్యంగా సేవలు, ఉపాధికి ఊతమిచ్చే ట్రైనింగ్ ప్రోగ్రాం, స్కాలర్షిప్ అన్నీ తగ్గిస్తూ వచ్చున్నారు. అనంతపురం జిల్లాలో ప్రతి గ్రామంలో ఆర్డీటీ సేవలు వినియోగించుకోని ప్రజలు ఉండరేమో. కరోనా సమయంలో ఎందరో పేదప్రజలకు ఆయువు పోసింది బత్తలపల్లి ఆస్పత్రి. దేశంలో టాప్ 10 ఎన్జీవో లలో ఆర్డీటీ ఒకటి, విదేశీ విరాళ నియంత్రణ చట్టం కిం ద పునరుద్ధరణ కాక నిధులు నిలిపివేశారు. ఇది ప్రతి సంవత్సరం 8.5 లక్షల మంది రోగులకు విస్తరించే ..300 కోట్లకు పైగా విలువైన వైద్య సేవలు నిలిచిపోయాయి. అందులో పనిచేసే 3,000 మంది సిబ్బంది నిరుద్యోగులుగా మారతారు. యువత ఆర్డీటీ ప్రాయోజిత అనంత గ్రామీణ క్రీడా గ్రామం నుండి వారి స్పాన్సర్‌షిప్‌ను కోల్పోతారు. ఆర్డీటీ వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్, స్పెయిన్ నుంచి అనంతపురం కు వలస వచ్చారు. ఆయన 1969లో లాభాపేక్షలేని సంస్థను ప్రారంభించారు. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా 3,500 కంటే ఎక్కువ గ్రామాల్లో పనిచేస్తుంది, ఆర్థికంగా బలహీన వర్గాల నుండి 4.5 లక్షలకు పైగా ప్రజలు సేవలందుకుంటున్నారు. ఇది విద్య, మహిళా సాధికారత, సమ్మిళిత అభివృద్ధి, సమాజ ఆరోగ్య అభివృద్ధి కోసం క్రీడలను నిర్వహిస్తుంది. దాదాపు ఇరవై సంవత్సరాల నుంచి మూడు ఆసుపత్రులను నిర్వహిస్తోంది, ఇది ఏటా 8.5 లక్షల మంది అవుట్ పేషెంట్లు 60,000 మంది ఇన్ పేషెంట్లకు చికిత్స చేస్తారు. కోవిడ్ మహమ్మారి సమయంలో, ట్రస్ట్ 300 పడకలతో ఉన్న బత్తలపల్లి ఆసుపత్రిని కరోనావైరస్ ఆసుపత్రిగా మార్చింది. కరోనా సమయంలో బత్తలపల్లి ఆసుపత్రి సేవలు చెప్పడం ఎవరి తరం కాదు.ఇది 10,000 మంది రోగులకు చికిత్స చేసింది. ఆర్డీటీ 264 మంది విద్యార్థులతో మూడు ఇన్ క్లూజివ్ రెసిడెన్షియల్ ప్రాథమిక పాఠశాలలు 466 మంది విద్యార్థులతో రెండు ఇన్ క్లూజివ్ ఉన్నత పాఠశాలలను నడుపుతోంది. జిల్లా నుండి జాతీయ అంతర్జాతీ య స్థాయి వరకు అన్ని ప్రభుత్వ సంస్థల మన్నన పొందింది. ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాలతో పాటు తెలంగాణలోని వెనుకబడిన కొన్ని ప్రాంతాల్లో కూడా సామాజిక సంక్షేమ ప్రాజెక్టుల అమలు కోసం విదేశీ నిధుల ఉచిత ప్రవాహాన్ని సులభతరం చేస్తుంది. దశాబ్దాలుగా ప్రజలకు సేవ చేస్తున్న ఆర్డీటీని రక్షించడానికి అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలి. పేద ప్రజలకు సేవ చేయడానికి ఆర్డీటీని స్థాపించిన ఫెర్రర్ కుటుంబంపై అలాగే నిస్వార్థ సేవ అందిస్తున్న ఆర్డిటిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.. ఎఫ్సిఆర్ఏ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. ఆర్డీటీ గ్రామీణాభివృద్ధిపై దృష్టి సారించి వివిధ కార్యక్రమాలు చేయడానికి విదేశీ నిధులను అందుకుంటుంది. ఆర్డీటీ సంస్థ విదేశీ సహకార నియంత్రణ చట్టం కింద 1970లో నమోదు అయ్యింది. ఆర్థిక నివేదికలతో సహా పారదర్శక ఆర్థిక పద్ధతులను నిర్వహిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్య, ఇతర గ్రామీణ అభివృద్ధి రంగాల్లో ఆర్డిటి ఎంతో సేవలు అందిస్తుంది. నిరుపేదలకు గృహ నిర్మాణాన్ని చేపడుతోంది. వికలాంగులకు పాఠశాలలను, ఇతర సేవ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ విధంగా అనంతపురం ఇలాంటి వెనుకబడిన జిల్లాల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ , సేవ కార్యక్రమాలు చేస్తున్న ఆర్డిటి సంస్థ కూడా ఒక మతాన్ని ప్రోత్సహిస్తుందని నింద వేసి విదేశ నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం నిధులు నిలుదల చేయడం ఎంతవరకు సబబు? పవిత్ర హృదయంతో ఆర్ డి టి సంస్థ ప్రతినిధులు, సంస్థ సేవా , అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే మతాన్ని అంటగట్టడం , నిధులు నిలువుదల చేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పైన ప్రజల్లో అసంతృప్తి లో లోపల రగిలిపోతుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు ఉన్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ మంత్రి సత్య కుమార్ యాదవ్ లాంటి ముఖ్యులు చొరవ తీసుకొని పెద్ద సమస్య నుంచి ఆర్డిటిని బయటపడే విధంగా చూడాలి. కేంద్రం ఆర్డిటిపై కేంద్రం దెబ్బ కొడితే అత్యంత వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లా లాంటి జిల్లాల ప్రజల కడుపు కొట్టినట్లు అవుతుంది.. ఒకవేళ ఎక్కడైనా చిన్న చిన్న తప్పులు జరిగి ఉంటే వార్నింగ్ ఇచ్చి ఆర్డిటి సేవలను తెలుగు రాష్ట్రాల్లో కొనసాగే విధంగా, ముఖ్యంగా అనంతపురం లాంటి వెనుకబడిన జిల్లాల్లో గత కార్యక్రమాలకు కొనసాగే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటున్న ఆశిద్దాం.

# కేంద్రం చర్యలు ఆర్డిటి మనుగడకు ప్రమాదకరం

**- తక్షణమే ఎఫ్‌సిఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయాలి - ప్రధాని, సీఎంకు లేఖ రాసిన వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త బ్యూరో**

ఎన్నో దశాబ్దాలుగా మానవత్వంతో సేవలు అందిస్తున్న ఆర్డిటి సంస్థ మనుగడకు కేంద్ర ప్రభుత్వం చర్యలతో ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఏర్పడిందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకమైన చొరవ తీసుకుని ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ (ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్) రిజిస్ట్రేషన్‌లు పునరుద్దరించడంలో చొరవ తీసుకోవాలని వైసిపి అనంతపురంజిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైసిపి జిల్లా కార్యాలయంలో ఆదివారంఆయన మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాతోపాటు రాష్ట్రంలోని పలుజిల్లాలు, తెలంగాణరాష్ట్రంలో ఆర్డిటిసంస్థ పలుసేవలను అందిస్తోందన్నారు. దాదాపు 3,500గ్రామాలలో గ్రామీణఅభివృద్ధి, కుటుంబాల ఆదాయంపెంచే పనులు చేస్తూ ఆర్థికంగా బలహీనవర్గాలకుచెందిన 4.5 లక్షలకుపైగా ప్రజలకు ఆర్డిటి సేవలు అందిస్తోందన్నారు. గ్రామీణప్రాంతాలలో విద్యను అందించడంతో పాటు పదే విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థికంగా బాసటగా నిలుస్తోందన్నారు. వీటితో పాటు ఆర్డిటి సంస్థ ఇప్పటి వరకు 84,791 మంది నిరుపేదలకు ఇళ్లనిర్మాణం చేపట్టిందన్నారు. పార్టీలకు, మతాలకు సంబంధం లేకుండా దేశంలోని ఎంతో మంది ప్రముఖుల మన్ననలు ఆర్డిటి పొందిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడుకు ఆర్డిటి సంస్థ తెలుగు రాష్ట్రాల్లో చేస్తున్న సేవలు తెలియనివి కావన్నారు. ఒకవేళ ఆర్డిటి విదులపై అభ్యంతరాలు ఉంటే ఏమిటో స్పష్టంగా చెప్పాలని అలా కాకుండా నిధులను అడ్డుకునే ప్రయత్నం చేయడం సమంజసం కాదన్నారు. ఎఫ్‌సిఆర్‌ఏ పునరుద్ధ రణ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం చంద్రబాబుకు రాసిన లేఖను ఈ సందర్భంగా మీడియాకు ఆయన విడుదల చేశారు. అంతేకాకుండా ఆర్డిటి సేవలను వివరిస్తూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి సైతం ఆయన వివరించారు.



పిఎం, సీఎంలకు రాసిన లేఖను చూపుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

02ATP27_02ATP27.qxd 27-04-2025 PM 10:45 Page 1



## వేపులపర్తి యూనియన్ బ్యాంక్‌లో దళారుల చేతులలో మోసపోతున్న రైతులు

### వడ్డీ అసలుతో క్రాప్ లోన్ రెన్యువల్
### అసలు కట్టలేక దళారుల వద్దకు రైతులు
### లక్షకు 1000 2000తో దళారుల వసూళ్లు



వేపులపర్తి యూనియన్ బ్యాంకు దృశ్యం

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండలంలోని వేపులపర్తిలో ఉన్న యూనియన్ బ్యాంక్ లో రైతులు క్రాప్ లోన్ ల రెన్యువల్ కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పంటలు సరిగా పండక అప్పుల పాలైన రైతులకు క్రాప్ లోన్ రెన్యూవల్ కష్టతరంగా మారింది ఇదే అదునుగా వేపులపర్తి బ్యాంకు వద్ద దళారులు లక్షకు 1000 నుండి 2000 దాకా రెన్యువల్ కోసం రైతుల దగ్గర వసూలు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి బ్యాంక్ అధికారులు క్రాప్ లోన్ రెన్యూవల్ కోసం లక్షకు ఆరు నుండి ఏడు వేల దాకా వడ్డీ వేస్తున్నారు రైతులు తమ క్రాప్ లోన్ రెన్యువల్ కోసం లక్షకు పదివేల దాకా రైతుకు ఖర్చు వస్తుండడంతో లబోదిబోమంటున్నారు గత సంవత్సరంలో బ్యాంకు అధికారులు క్రాప్ లోన్ రెన్యువల్ వడ్డీతో రెన్యువల్ చేయడంతో రైతులు తమ క్రాప్ లోన్ రెన్యువల్ను సంతోషంగా చేసుకున్నారు ఈ సంవత్సరం బ్యాంకు అధికారుల అత్యుత్సాహం తో వడ్డీ అసలు కట్టి రెన్యువల్ చేసుకోవాలని చెప్పడంతో రైతులు దళారుల వద్దకు వెళ్లి వారు అడిగినంత ఇచ్చి క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకుంటున్నారు మిగతా యూనియన్ బ్యాంక్ ములకలేడు కళ్యాణదుర్గం బ్యాంకులలో బ్యాంకు సిబ్బంది రైతులతో వడ్డీ కట్టించుకొని రెన్యువల్ చేస్తున్నారు ఇదే విషయంపై సంబంధిత బ్యాంక్ మేనేజర్ ను వివరణ కోరగా వడ్డీతో పాటు క్రాప్ లోన్ రెన్యువల్ చేయండి అని మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదని అన్నారు ఉన్నతాధికారులకు గైడ్లెన్స్ ప్రకారమే క్రాప్ లోన్ రెన్యువల్ చేస్తున్నామని అన్నారు బ్యాంక్ అధికారులకు దళారులకు ఎటువంటి సంబంధం లేదని అది రైతుల ఇష్టమని బ్యాంక్ మేనేజర్ వివరణ ఇచ్చారు. క్రాప్ లోన్ రెన్యువల్ లో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను బ్యాంకు ఉన్నతాధికారులు రాజకీయ నాయకులు స్పందించి రైతులకు న్యాయం చేకూరుస్తారా వేచి చూడాలి

## మండలంలో పెరిగిపోతున్న బాల్యవివాహాలు

### -బాల్య వివాహాలు కట్టడి చేయడంలో విఫలమైన అధికారులు
### - తమకేమీ పట్టనట్టు అంగన్వాడి అధికారులు
### - మండలంలో పదవ తరగతిలో అత్యధిక మార్కుల తెచ్చుకున్న విద్యార్థినికి బాల్య వివాహం సన్నాహం



బ్రహ్మసముద్రం ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా రోజురోజుకు పెరిగిపోతున్న బాల్య వివాహాలు ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం చేస్తే వివాహం పై అవగాహన కలిగి పెళ్లయిన తర్వాతగా గర్భం దాలిస్తే ఆడపిల్లలకు ఎలాంటి అనార్థాలు జరగకుండా సుఖ సంసారాలతో కుటుంబం బాగుపడుతుందని ఆడపిల్లలకు 18 సంవత్సరాల నిండిన తర్వాత మాత్రమే సంసారం పై అవగాహన ఉంటుందని ప్రభుత్వం బాల్య వివాహాలపై ఉక్కు పాదం మోపాలని అధికారులకు సూచించిన అధికారులు మాత్రం తనకేమి పట్టినట్టు వ్యవహరిస్తున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు బాల్యవివాహాల అరికట్టాల్సిన అధికారులే తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి 2024 2025 విద్యా సంవత్సరం గాను పదవ తరగతి పరీక్షల్లో మండల మండల వ్యాప్తంగా అతి తక్కువ శాతంతో ఉత్తీర్ణత రావడంతో పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థినిలకు వివాహాలు జరుగుతున్నాయి ఇటీవలే మండలంలో అత్యధిక మార్కుల సాధించిన ఓ విద్యార్థినికి వివాహ సన్నాహాలు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి గ్రామస్థాయిలో అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు సచివాలయ సిబ్బంది గ్రామస్థాయిలో బాల్య వివాహాలు అరికట్టాల్సిన అధికారులు వారికి కావలసిన బంధువుల ఇంట్లో పెళ్ళికి వెళ్లి దగ్గరుండి బాల్యవివాహాలను ప్రోత్సహిస్తున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాల్య వివాహాలు జరిగిన చోట కిందిస్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకుంటారా వేచి చూడాలి.

## వడగాలులకు జాగ్రత్తలు పాటించండి డాక్టర్ రాజేశ కుమార్

బ్రహ్మ సముద్రం ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ఎండలు తీవ్రంగా ఉండటంతో వడగాలులు వేస్తూ ప్రజలకు ప్రాణ హాని కలుగ వచ్చని కావున ఉదయం 12 గంటలనుండి సాయత్రం 3గంటలవరకు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయట తిరుగరాదనీ .పలచటి తెల్లని వస్త్రములు ధరించాలనీ తలపై టోపీలేదా తెల్లటి రుమాలుకళ్ళకుఅద్దాలు బూట్లు వేసుకొని వెళ్ళాలని ఎక్కడకు వెళ్లినా నీటిని తీసుకుని వెళ్లాలని కొబ్బరి నీళ్ల.అవసరం లేకున్న నీరు త్రాగాలని తెలి చేశారు.పార్క్ చేసిన వాహ్ననందు.పిల్లలను గాని పెంపుడు జంతువులను గానీ ఉంచకండి.టీ కాఫీ శీతల పానీయాలు తాగకండి. ఓ అర్ యస్ లడ్డినిమ్మ కాయనీరు.మజ్జిగ వంటి ఇంట్లో తయారు చే సిన వాటిని వాడండి.

## కార్మికుల సమ్మెతో శ్రీరామిరెడ్డి నీరు బంద్

### దిక్కుతోచని పరిస్థితిలో ప్రజలు పరిష్కరించని అధికారులు

బ్రహ్మ సముద్రం ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని గ్రామాలయందు గత 10 రోజులుగా శ్రీరామిరెడ్డి నీటి వర్కర్లు సమ్మెలో పాల్గొనడంతో గ్రామాలయందు త్రాగునీటి సరఫరా ఆగి పోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అసలే ఎండలు నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలకు తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు గాలి వాన సమయంలో విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు తాగునీటి అవసరాలు తీర్చే శ్రీరామ్ రెడ్డి పథకం పునరుద్ధరించాలని సంబంధిత అధికారులు స్పందించి వారి యొక్క సమస్యలు తీర్చేందుకు క్రుషి చేసి ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు

కంబదూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మండలంలోని రాళ్లపల్లి గ్రామ శివారులోని నాటు సారా స్థావరాలపై ఆదివారం దాడి చేసి సారా తయారీకి సిద్ధంగా ఉన్న 750 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ మీడియాకు తెలిపారు. రాళ్లపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. నవోదయము 2.0 కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య, సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దాడులు నిర్వహించామని ఎక్సైజ్ సీఐ తెలియజేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, సిబ్బంది ఆంజనేయులు,రాజు, నాగరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



నాట సార బెల్లపు ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

## మాజీ ఎమ్మెల్యే సతీమణికి పరామర్శ



వివరాలు అడుగుతున్న వేణురెడ్డి తదితరులు

హిందూపురం ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని భార్య కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా ఈ విషయం తెలుసుకొన్న హిందూపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. మోకాలికి జరిగిన శస్త్ర చికిత్స నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు జేబీవుల్ల, బలరామ రెడ్డి, కౌన్సిలర్లు రోషన్, జయప్ప, మల్లికార్జున, రామచంద్ర, నాయకులు మహేష్, చంద్రశేఖర్ రెడ్డి, సాజియా భాను పాల్గొన్నారు.

## వార్తా కథనానికి స్పందన...

### ఆలయాన్ని పరిశీలించిన పోలీసులు



ఆలయ సిబ్బందితో మాట్లాడుతున్న పోలీసులు

కంబదూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

కంబదూరు మల్లేశ్వర స్వామి ఆలయానికి భద్రత కరువు అనే కథనం శుక్రవారం వారం వార్త జాతీయ తెలుగు దినపత్రికలో ప్రచురితమైంది. వార్త కథనానికి స్పందించిన పోలీసులు ఆలయాన్ని పరిశీలించి సిసీ కెమెరాల పనితీరు గూర్చి సెక్యూరిటీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సీఐ నీలకంఠేశ్వర , ఎస్ఐ ప్రవీణ్ వార్త విలేకరితో ఫోన్ లో మాట్లాడుతూ రాత్రిపూట ఆలయ పరిసర ప్రాంతాలలో గస్తీ నిర్వహిస్తామని తెలియజేశారు. దేవాదాయ శాఖ ఈవో దేవదాస్ కూడ స్పందించి ఆలయ భద్రత విషయంలో చర్యలు తీసుకుంటానని చెప్పారు.

## అమిలినేని సురేంద్ర బాబు మెగా ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్లు విడుదల

### విన్నర్ ప్రైజ్ మనీ 50,000 రన్నర్ ప్రైజ్ మనీ 30,000

శెట్టూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

సెట్టూరు మండల యాటకల్లు లో త్వర లో నిర్వహించనున్న అమిలినేని సురేంద్ర బాబు మెగా ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్లను కళ్యాణ దుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు విడుదల చేసారు. అనంతపురం లోని ఎమ్మెల్యే కార్యాలయంలో టోర్నమెంట్ నిర్వాహకులు, కళ్యాణదుర్గం మార్కెట్ యార్డు డైరెక్టర్. అఖిలభారత యాదవ కుల సంఘ జిల్లా అధ్యక్షులు. కుబేర యాదవ్ కలిసి విడుదల చేసారు. ఈ సందర్భంగా కుబెర్ యాదవ్ మాట్లాడుతూ సెట్టూరు మండలం యాటకల్లు గ్రామమలో. తాలూకా స్థాయి రెడ్ టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఆసక్తిగల క్రికెట్ అభిమానులు తమ జట్ల యొక్క పేరును నమోదు చేసుకోవాలని కోరారు.

## వైసీపీ జిల్లా విద్యార్థి విభాగం కమిటీలో అశోక్ కుమార్‌కు చోటు

కంబదూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

వైఎస్ఆర్ సీపీ అనంతపురం జిల్లా విద్యార్థి విభాగంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి కంబదూరు కు చెందిన అశోక్ కుమార్ కు చోటు దక్కింది. ఈ మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఒకప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా విద్యార్థి విభాగం కమిటీలో జనరల్ సెక్రటరీగా తనకు అవకాశం కల్పించినందుకు వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి,జిల్లా అధ్యక్షుడు అనంతవెంకట్రామిరెడ్డి ,సమన్వయకర్త తలారి రంగయ్య వెన్నంటి తోడుండి నడిపించిన చందన శివాజీ అక్కకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని యువ నాయకులు అశోక్ తెలియజేశారు.

## మృతదేహం గుర్తింపు



మృతుడు ఇబ్రహీం (ఫైల్‌ఫోటో)

చిలమత్తూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

చిలమత్తూరు మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ పాఠశాల పక్కన వున్న పాడుబడిన ఆరోగ్య ఉప కేంద్రం భవనంపై మృతి చెందిన వ్యక్తిని కుటుంబ సభ్యులు గుర్తించారు. కింద బస్టాండ్ ప్రాంతానికి చెందిన ఇబ్రహీంగా కుటుంబ సభ్యులు గుర్తించారు. చింతచిగురు కోసం చెట్టుపైకి ఎక్కిన ఇబ్రహీం పడిపోవడంతో మృతి చెందినట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

## నేటి నుండి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిభిరం

లేపాక్షి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి శాఖ గ్రంథాలయంలో సోమవారం నుండి జూన్ 6వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి జయసింహరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో పిల్లలకు పుస్తకపఠనం, కథలు చెప్పించడం, చదివించడం, పుస్తకసమీక్ష, చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్, కవితలు, సులువుగా గణితం నేర్పించడం, డ్యాన్స్, చదరంగం, యోగా, క్యారమ్స్ తదితర వాటిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

లేపాక్షి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

లేపాక్షి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ప్రవేశం కొరకు ఆదివారం ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ సుందర్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు 399 విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వీరిలో 302 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 97 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరము

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త



రోగులకు కళ్ళను పరిశీలిస్తున్న వైద్యులు



లయన్స్ క్లబ్ సభ్యులను సత్కరిస్తున్న కమిటీ వారు

పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణము నందు ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాలచార్యులు రమేష్, నాగేంద్ర, లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంత పేద ప్రజలకు కంటి చూపును ప్రసాదించడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని తెలిపారు.లయన్స్ క్లబ్ దేశవ్యాప్తంగా పేద ప్రజలకు విశేషంగా సేవలను అందిస్తూ అధిక సంఖ్యలో పేదలకు కంటి చూపును ప్రసాదించడం జరుగుతోందన్నారు. అదే క్రమంలో ధర్మవరంలో పట్టణంలో దాదాపు 70 వేలకు పైగా పేదలకు కంటి చూపును ప్రసాదించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో 93 మంది కంటి చికిత్సకు హాజరు కాగా అందులో 72 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరందరికీ ఉచిత ఆపరేషన్లతో పాటు, ఉచితంగా అద్దాలనుకూడా పంపిణీచేయడం జరుగుతుం దని తెలిపారు. ఈ శిబిరానికి కీర్తిశేషులు గూడూరు నాగయ్య జ్ఞాపకార్థం వీరి కుమారులు గూడూరు మోహన్ దాస్ వారి కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు అనంతరం దాత తో పాటు లయన్స్ క్లబ్ సభ్యులను కమిటీ వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెటికల కుళ్లాయప్ప, రాజగోపాల్, సాగా సురేష్, గోశే రాధాకృష్ణ, గవ్వల రాధాకృష్ణ, చందా నాగరాజు, పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీకు నిధులు నిలిపివేసి ఎస్సీ, ఎస్టీల అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

### - ఆవేదన వ్యక్తం చేసిన చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్

అనంతపురం జిల్లాలో ప్రభుత్వానికి సమాంతరంగా పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజల అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న ఆర్డీటీ సంస్థకు విదేశాల నుంచి వస్తున్న నిధులను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం బాధాకరమని ఇది ఎస్సీ, ఎస్టీల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుం దని వజ్రకరూరు మండలం చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ 1969 నుంచి కరువు పీడిత అనంతపురం జిల్లాలో దళిత, గిరిజనులు, బలహీనవర్గాలకు తిండి, విద్య, వైద్యం ఇల్లు సమకూర్చి పిల్లలను ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తూ మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతూ, వికలాంగులకు, రైతులకు చేయూతనిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది దన్నారు. అన్ని సౌకర్యాలతో ఆసుపత్రులను ఏర్పాటు చేసి మెరుగైన ఉచిత వైద్యాన్ని అందిస్తోందని అన్నారు. ఇలాంటి సంస్థకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యూవల్ చేయకుండా నిలిపివేయడమంటే పేదల అభివృద్ధికి మోకాలడ్డడమే అవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించడానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపాలన్నారు. అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సేవలు నిలిచిపోతే ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఇబ్బందులు పడతాయన్నారు. రాజకీయ పార్టీలు, విద్యార్థి ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు ఆర్డీటీ సంస్థ మనుగడకోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు.

## దుర్గాభవాని ఆలయంలో ప్రత్యేక పూజలు

### - చైత్ర మాసం అమావాస్య కావడంతో కిటకిటలాడిన ఆలయం



ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

పట్టణంలోని దుర్గా భవాని ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ అమావాస్య ఆదివారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారికి గుమ్మడికాయలను సమర్పించి టెంకాయలను ఇళ్లల్లో కట్టుకోవడానికి తీసుకెళ్లారు. భక్తులకు ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలను అందించింది.

## గొడవలు, అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు..

### రౌడీ షీటర్లకు టూ టౌన్ సిఐ రెడ్డప్ప సూచన...

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త



రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ రెడ్డప్ప

పట్టణంలోని టూ టౌన్ పరిధిలో రౌడీ షీటర్లు గొడవలు అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు అని టూటౌన్ సిఐ రెడ్డప్ప తెలిపారు. ఆదివారం టూటౌన్ పోలీస్ స్టేషన్ నందు రౌడీషీటర్లకు సిఐ రెడ్డప్ప కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలన్నారు. ఎవరైనా గొడవలకు వెళ్లినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గొడవలు, అల్లర్లను ప్రోత్సహించినట్లు తెలిసినా వారిపై కూడా చర్యలు తప్పవని తెలిపారు. గొడవలకు దూరంగా ఉండాలని, కుటుంబంతో సంతోషమైన జీవితాన్ని గడపాలని తెలిపారు. అసాంఘిక కార్య కలాపాల జోలికి వెళ్ళరాదని, చట్టపరంగా జీవించాలని రౌడీ షీటర్ల పై తాము ప్రత్యేకనిఘా ఉంచినట్లు సిఐరెడ్డప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్రవాదంపై కవి సమ్మేళనం

కొత్తచెరువు ఏప్రిల్ 27 ప్రభాతవార్త

కొత్త చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో చిత్రావతి సాహితీ పీఠం ఆధ్వర్యంలో ఉగ్రవాదంపై కవిత పోరు అనే అంశంపై కవి సమ్మేళన అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సమస్త అధ్యక్షుడు భీమనినీ జనార్ధన్, అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదం మానవాళ్ళకే ప్రమాదకరమని ఇలాంటి వాటికి ఎవరు ప్రోత్సహించకూడదని వీటిని నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు మాణిక్యం ఇసాక్,విజయ్ కుమార్, ఎల్ఐసి చినరాయుడు, అమర చంద్రబాబు, షామీర్,రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



గ్రామంలో కొవ్వొత్తులతో నిర్వహిస్తున్న దృశ్యం

డి. హిరేహాళ్, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని మురడి గ్రామంలో ఆదివారం సాయంకాలం బసవరాజు, భీమ్ సేవా సమితి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతనాగ్ జిల్లా పహల్గాం సమీపంలో జైనరస్ లోయలో పర్యాటకులపై ఉగ్గవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ బాధితులకు సంఘీభావ2 తెలియజేసారు. అనంతరం దాడుల్లో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగన్న, భీమ్ సేవా సమితి వ్యవస్థాపకులు బసవరాజు, ఏసప్ప, సంతోష్, ఏమంత, జయచంద్ర, కొల్లారప్ప, ఓబయ్య, ఆనంద, రంగేష్, పెద్దవన్నూరప్ప, వన్నూరప్ప, చిన్నతిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు.

రొద్దం. ఏప్రిల్ 27 ప్రభాత వార్త

గత పది రోజుల క్రితం ఆర్ కొట్టాల గ్రామానికి చెందిన రవితేజ చనిపోయిన విషయం విధితమే మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు ఆర్ కొట్టాల గ్రామంలో చనిపోయిన రవితేజ వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యంగా ఉండాలంటూ ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ మేము అండగా ఉంటామని ధైర్యం చెప్పడం జరిగింది అనంతరం సూర్య పత్రిక విలేకరు మహబూబ్బాషా రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా ఓ భాషని పరామర్శించి ప్రమాదం ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నాడు ఈ కార్యక్రమంలో దేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు


## దుర్గం నియోజకవర్గంలో భారీ వర్షం

### - పట్టణంలో పలు ప్రాంతాల్లో ఇళ్ల ముందర నిల్వ ఉన్న వర్షపు నీరు
### - రంగుచేడులో చెట్టుకు పిడుగు - సిరిగేదొడ్డిలో కొట్టుకుపోయిన రేకుల షెడ్డు











పట్టణంలోని మొదటి అధ్యక్షులు ఇళ్ళ ముందు నిలిచిపోయిన వర్షపు నీరు , రంగు చెడు గ్రామంలో పిడుగుపాటుతో దగ్ధమవుతున్న టెంకాయ చెట్టు, వర్షానికి తడిసి ముద్దయిన మిర్చి..

రాయదుర్గం, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)

రాయదుర్గం నియోజకవర్గం ఆదివారం కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని పలు ప్రాంతాలలో వర్షపు నీటితో కాలనీలన్నీ దిగ్బంధం చెందాయి. దీంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన కొలిమి వీధి, రామస్వామి వీధి, మధు టాకీస్ ఏరియా, దుగ్గిలమ్మ గుడి ఏరియాలలో వర్షపు నీరు ఇళ్ల ముందరే నిలిచిపోవడంతో కాలనీ ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీంతో ఆయా కాలనీల ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. భారీ వర్షం కురవడంతో పట్టణంలో పలుచోట్ల విద్యుత్ వైర్లు తెగిపోయి విద్యుత్కు అంతరాయం ఏర్పడింది. నియోజకవర్గంలోని గుమ్మగట్ట మండలంలోని రంగాచేడు గ్రామంలో ఉన్న టెంకాయ చెట్టుకు పిడుగు పడి చెట్టు పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. భారీ ఈదురు గాలుల వర్షం పడడంతో గుమ్మగట్ట మండలంలోని సిరిగేదొడ్డి గ్రామం బస్టాండులో ఓ రేకుల షెడ్డు కొట్టుకుపోయింది. గాదిరమ్మ అనే మహిళకు రేకుల షెడ్డు పైన ఉంది రాయపడడంతో తీవ్ర గాయాల పాలయ్యింది. బాధితురాలని హుటాహుటిన గ్రామస్తులు రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భారీ ఈదురుగాలుల వర్షం పడటంతో మండలంలోని మొక్కజొన్న, వరి పంటలు కు నష్టం వాటిల్లింది. అలాగే సిరిగేదొడ్డి గ్రామంలో మిర్చి రైతులు మిర్చిని ఆరబోయడంతో మిర్చి పంట వర్షానికి తడిసి ముద్దయిపోయిందనితో రైతు తీరు ఆవేదనకు గురయ్యారు. దీంతో ఆదివారం సాయంకాలం కురిసిన వర్షం వల్ల పలు రైతులు శ్రీ రంగ నష్టపోయారు.

## గోకులం షెడ్లను నిర్మించుకున్నారు.. బిల్లులు మాత్రం మరిచారు


అగళి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

అగళి మండలంలో దాదాపు 32 గోకులం షెడ్లు మంజూరు అయ్యాయి. వాటి నిర్మాణాలు కూడా పూర్తి అయి నెలలు గడుస్తున్నా ఇంత వరకు ఒక్క రైతుకు కూడా బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు. ఒకొ క్క షెడ్డు దాని విస్తీర్ణాన్ని బట్టి రెండు లక్షల 30వేలకుపైగా అంచనా వ్యయం నిర్ణయించారు. ఆ నిర్మాణాలు పూర్తి అయితే అందులో ఆవులను మేముకుంటూ మనిషి పాలదిగుబడిని సాధించవచ్చని రైతులు ఆశపడి నిర్మించుకున్నారు. కానీ ఇంత వరకు బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుని తక్షణమే ఆ బిల్లులు విడుదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని గోకులం షెడ్లు నిర్మించుకున్న రైతులు కోరుతున్నారు.

## ఉచిత రవాణా మరిచారా రవాణా మంత్రి ..!

### వైయస్సార్సీపి అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి,

మడకశిర టౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త,



వైయస్సార్సీపి అధికార ప్రతినిధి డిసిసి బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షులు ఆనంద రంగారెడ్డి

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మడకశిర నియోజకవర్గం పర్యటనలో కూటమి నేతలు ఎన్నికలలో మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు సౌకర్యం అమలు ప్రకటిస్తారని ఆశించా రు, ఆయన పర్యటనలో ఈ విషయమే ఎక్కడ ప్రస్తావించకపోవడం ఆయన పర్యటన కేవలం పాత చింతకాయ పచ్చడిల పాత విషయాలకు వైఎస్ఆర్సిపి నేతలను విమర్శించడానికి విని యోగించుకోవడం శోచనీయం అని వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి డిసిసి బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షులు ఆనంద రంగారెడ్డి అన్నారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో వైసిపి పార్టీ అధికార ప్రతినిధి ఆనందంగా రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల లో ఓట్ల కోసం సూపర్ సిక్స్ తో పాటు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాలన్నీ గాలికి వదిలి వాటినుండి ప్రజలదృష్టిని మళ్లించడానికి వైయస్సార్ కాంగ్రెస్పార్టీ విమర్శిం చడమే కార్యక్రమంగా పెట్టుకొని మంత్రులు రాష్ట్రంలో పర్యటిస్తున్నారని అన్నారు. మంత్రి మదనపల్లి ఆర్టీవో కార్యాలయంలో అగ్ని ప్రమాదాన్ని సినిమా తీయవచ్చునని మడకశిరలో అన్నారు. నిజమే మదనపల్లికి సమీపం లో బెంగళూరు, రేణిగుంట లలో విమానాశ్రయాలు ఉండగా మదనపల్లిలో ఏదో జరిగిందని దానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి అంట గట్టడానికి అధికారులకు హెలికాప్టర్ల ద్వారా విజయవాడ నుండి పంపి హడావుడి చేసి సస్పెన్షన్ ఏదో ఉందని సృష్టించారు.నేటికీ నెలలు గడుస్తున్నా వారి విచారణ కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదన్న సామెతల కొనసాగుతున్న ఫ్లాఫ్ అయినా అంశం ఇతివృత్తంగా లవ్ సినిమాలో తీసుకోవచ్చని ఆయన ఎద్దేవా చేశారు. మంత్రులు ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించి వాటి విషయమై ఎక్కడ ప్రశ్నిస్తారో అని భయంతో ప్రత్యర్థులపై విమర్శలు చేయడం పరిపాటి ఈ విషయాలు ద్వారా ప్రజలు వారికి ఇచ్చిన హామీలను మర్చిపోతారని అనుకోవడం భ్రమే అవుతుందని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ తో పాటు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## సత్ప్రవర్తనతో మెలగి కుటుంబాలలో సంతోషం నింపండి

### రౌడీ షీటర్లకు సూచించిన ధర్మవరం డిఎస్పి



రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ధర్మవరం డిఎస్పి

బత్తలపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండలంలోని రౌడీ షీటర్లు గ్రామాలలో అలజడులు,సమస్యలు సృష్టించకుండా సత్ప్రవర్తనతో జీవితం గడిపి, కుటుంబాలలో సంతోషం నింపాలని ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ సూచించారు. ఆదివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని పోలీస్ స్టేషన్లో పోలీస్ రికార్డులలో రౌడీషీటర్లుగా గుర్తించిన వారు, అనుమానితులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్ మాట్లాడుతూ పోలీసుల రికార్డులకెక్కిన రౌడీషీటర్లు, అనుమాని తులు ఆయా గ్రామాలలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, బెదిరించడం దౌర్జన్యం చేయడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం విడనాడాలన్నారు. గొడవపడడం, ఘర్షణలు పడకుండా కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవనం గడపాలన్నారు. కక్షలు కార్పన్యాలకు పాల్పడి కుటుంబ సభ్యులను వదిలి పోలీస్ స్టేషన్ల చుట్టూ, జైళ్ల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా నష్టపోవద్దన్నారు. గ్రామాలలో ప్రజల అందరితో సఖ్యతగా మెలగాలని హితవు పలికారు.కార్యక్రమంలో ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్,ఎస్సై సోమశేఖర్, ఆర్పి ఎస్ ఐ గోవిందు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సత్యనారాయణ స్వామి పూజ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ




పూజలో పాల్గొన్న దృశ్యం

అమరాపురం ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం నందు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి శ్రీ సత్యనారాయణ స్వామి పూజ వేడుకల్లో ఆదివారం మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి గృహమునందు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి యొక్క తీర్థ ప్రసాదాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలోస్వీకరించారు. ఈ కార్యక్రమం నందు మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ సర్పంచ్ విశ్వేశ్వర, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్ కుమార్, సీనియర్ నాయకులు మారుతీ ప్రసాద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, వాల్మీకి సాధికారిక సభ్యుడు మంజునాథ్, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడు రఘు, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, డీలర్ల సంఘంఅధ్యక్షుడుతిప్పేస్వామి, తమ్మడేపల్లి హనుమంతరాయప్ప, దేవగానపల్లి మంజు యాదవ్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో దంచికొట్టిన వర్షం..!

### - ఎండ వేడిమి, ఉక్కపోతలకు ఉపశమనం



వర్షం కురుస్తున్నప్పటి దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. 5.30 గంటల నుండి మొదలు 7 గంటల వరకు 2 గంటపాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. గత వారం 10 రోజుల నుంచి భరించలేని ఎండ వేడిమి, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించగా వాతావరణం చల్లబడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. భారీ వర్షానికి లోతట్టు కాలనీల్లో రోడ్లపైకి, సందుల్లో నీరు చేరింది. కాగా భారీ వర్షానికి క్లాక్టవర్ చుట్టూ, ప్రైవేటు బస్టాండ్ లోతట్టు ప్రాంతంలో నీరుచేరి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు.

## వడ్డే కాలనీలో వర్షపు నీటి కష్టాలు అధికారుల స్పందన కరువాయే!

### వర్షపు నీటితో ఎనిమిది సంవత్సరాల నరకం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం!

విడపనకల్లు ఏప్రిల్ 27 ప్రభాత వార్త :



పూర్తిగా బురదతో నిండిన రహదారిలో ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లలేని దుస్థితి

మండల కేంద్రం లోని స్థానిక వడ్డే కాలనీ వాసులు గత ఎనిమిది సంవ త్సరాలుగా వర్షపు నీటి సమస్యతో నరకయాతన అనుభవిస్తున్నారు. కాలనీ మధ్యలో వర్షపు నీరు నిలిచి పోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వర్షం పడిందంటే చాలు కాలనీ మొత్తం జలమయమవుతోంది. కొన్ని సందర్భాలలో వర్షపు నీరు ఇళ్లలోకి కూడా చేరుకుంటోంది. అత్యవసర పరిస్థితుల్లో, పెళ్లిళ్ల వంటి శుభకార్యాలకు లేదా ఎవరైనా చనిపోయినప్పుడు అంతిమ సంస్కారాలకు వెళ్లాలన్నా ఇదే బురద నీటి గుండా రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ దుస్థితి గత ఎనిమిది సంవత్సరాలుగా కొనసాగుతుండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. కాలనీ మధ్యలో నిలిచిన వర్షపు నీటి కారణంగా దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయని, ఫలితంగా రాత్రుళ్లు బయట నిలబడటం కూడా కష్టంగా ఉందని రాత్రుళ్లు దోమల బెడదతో నిద్రలేని జీవితం గడుపుతున్నామని, బయట నిలబడటానికి కూడా భయపడాల్సి వస్తోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, ఈ బురద నీటి గుండా బండ్లు మరియు ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వాపోయారు. వర్షం వస్తే ఈ నీరు దాదాపు రెండు అడుగుల ఎత్తు వరకు నిలుస్తుంది. అయితే, ఈ వర్షపు నీరు ముందుకు వెళ్లేందుకు పక్కనే ఉన్న పొలం యజమానులు వర్షపు నీరు తమ పొలంలోకి రాకుండా అడ్డుకుంటుండటంతో సమస్య మరింత జటిలమైంది. పొలం పక్కనే నివాసం ఉంటున్న వారు మొదట నీరు వెళ్ళడానికి దారి చూపిన తర్వాత నీరు తమ ఇంటి వైపుగా మళ్లించాలని, అంతవరకు తమ వైపు పంపకూడదని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీంతో శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదు. ఇది కేవలం వర్షపు నీరు మాత్రమేనని, తమ ఇంటి నుండి మురుగు నీటిని ఎప్పుడూ రోడ్లపైకి వదలలేదని కాలనీ వాసులు స్పష్టం చేస్తున్నారు. ఈ పరిస్థితి స్థానికులకు ఏమి చేయాలో పాలుపోని స్థితికి చేర్చింది. గత ఎనిమిది సంవత్సరాలుగా తమ గోడును పట్టించుకోని అధికారుల తీరుపై కాలనీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం ఆగిపోయినా నీరు నిలువ ఉండిపోవడం, మళ్ళీ వర్షం రావడం నిత్యకృత్యంగా మారడంతో వారి జీవితాలు దుర్భరంగా మారాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు అడిగే నాయకులు, ఇలాంటి కష్టాల్లో ఉన్న తమను ఎందుకు పట్టించుకోవడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఈసారి కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని కాలనీ వాసులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీ వాసుల కష్టాలను తీరుస్తారో లేదో చూడాలి.

## గాయాల పాలైన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ

అమరాపురం ఏప్రిల్ 27 ప్రభాతవార్త



కార్యకర్తను పరామర్శ దృశ్యం

మండల కేంద్ర మైన అమరాపురం నందు మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి తెలుగుదేశం పార్టీ కార్యకర్త వీరలింగప్ప రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన సందర్భంగా అతని కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడవద్దు అని అతనికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం నందు మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ సర్పంచ్ విశ్వేశ్వర, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్ కుమార్, సీనియర్ నాయకులు మారుతీ ప్రసాద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, వాల్మీకి సాధికారిక సభ్యుడు మంజునాథ్, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడు రఘు, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, డీలర్ల సంఘంఅధ్యక్షుడుతిప్పేస్వామి, తమ్మడేపల్లి హనుమంతరాయప్ప, నిరంజన్, దేవగానపల్లి మంజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మే 1న జరిగే బసవ జయంతిను జయప్రదం చేద్దాం

### - గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి

### - వజ్రకరూరు మండలంలో పర్యటించి విస్తృత ప్రచారం

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



ఆహ్వాన పత్రికలు అందిస్తున్న ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి

మే 1వ తేదీన గురువారం ఉరవ కొండ పట్టణంలో నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం ఆధ్వ ర్యంలో నిర్వహించే జగజ్యోతి బసవేశ్వ రుని 894వ జయంతి కార్యక్ర మంలో వీరశైవ వర్గానికి చెందిన జంగమలు, లింగా యతులు ప్రతిఒక్క రూ పాల్గొని జయ ప్రదం చేయాలని ఉరవకొండ గవిమఠ సంస్థానం ఉత్తరాధి కారి డాక్టర్ కరి బసవరాజేంద్ర స్వామి పిలుపునిచ్చారు. శని, ఆదివారాల్లో ఉత్తరాధికారి వజ్రకరూరు మండలంలోని వజ్రకరూరు, కొనకొండ్ల, గూలపాళ్యం, గంజికుంట, తట్రకల్లు గ్రామాల్లో వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులతో కలిసి పర్యటించి బసవ జయంతి గూర్చి విస్తృత ప్రచారంచేసి వీరశైవులను కలిసి కరపత్రాలు పంపిణీ చేసి కార్యక్రమానికి ఆహ్వానించారు. ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి మాట్లాడుతూ సమయాభావం కారణంగా అన్ని గ్రామాల్లో పర్యటించి వ్యక్తిగతంగా ఆహ్వానించడానికి వీలు పడటంలేదన్నారు. బసవ జయంతి కార్యక్రమానికి అందరూ తరలివచ్చి వీరశైవుల ఐక్యతను చాటిపెట్టాలన్నారు.



వీరశైవులతో ఉత్తరాధికారి

## నేటి నుండి శ్రీదేవిశ్రీగోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి మహాకుంభ సంప్రోక్షణ




మడకశిర ఏప్రిల్ 27 ప్రభాతవార్త;

మడకశిర నియోజకవర్గం రోళ్ల మండలంలోని కొత్తపాళ్యం గ్రామంలో వెలసిన శ్రీదేవి శ్రీగోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ 12వ వార్షికోత్సవం మరియు కేటిడి మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమము ఉంటుందని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవిందరాజు తెలియజేశారు. ఈకార్యక్రమమును మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 28వ తేది భగవతి ప్రార్థన, స్వస్తివాచనం, విష్వక్సేన ఆరాధన, యాగశాల అంకురార్పణ, అఖండ దీపారాధన వాస్తుహోమం 29వ తేది ఉదయం ధ్వజకుంభ ఆరాధన, మహాకుంభ స్థాపన, అగ్నిప్రతిష్ఠ, శ్రీదేవి శ్రీగోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వార్లకు అష్టోత్తర శత కళశాభిషేకం మరియు 30వ తేది సుప్రభాతసేవ, స్వామి వార్లకు పంచామృతాభిషేకం, మహాకుంభ సంప్రోక్షణ, ఉదయం 8.30 గంటలకు కళ్యాణోత్సవం అనంతరం 11.00 గంటలకు కేటిడి మల్టీస్పెషాలిటీ ఆసుపత్రికి భూమి పూజా కార్యక్రమము జరుగునని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమాలకు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామాను జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ అహోబిల రామానుజ జీయర్స్వామి, పట్నాయకనహళ్ళి శ్రీశ్రీశ్రీ నంజావధూత స్వామిజీ మరియు సిడబ్ల్యూసి మెంబర్ ఎన్.రఘువీరారెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, తెలంగాణ రాష్ట్ర ఐపిఎస్ అధికారి విసి.సజ్జనార్, హిందూపురం ఎంపి బికె.పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి నరసేగౌడ్లు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు జి.గోవిందరాజు తెలియజేశారు.

## చిరుత సంచారంతో భయాందోళనలో ప్రజలు

### పట్టించుకోని అధికారులు

గుడిబండ ఏప్రిల్ 27 ప్రభాతవార్త



కొండపై చిరుతపులి

మండల కేంద్రంలోని కొండలో చిరుతపులులు సంచరిస్తుండటంతో మండల ప్రజలు తీవ్ర భయాందో ళనలకు గురవుతున్నారు. గత కొంతకాలంగా చిరుతపులులు మండలంలోని గుడిబండ,తాళ్ళ కెర, మద్దనకుంట,కరికెర గ్రామాల లో రైతులకు చెందిన ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు పై దాడి చేసి చంపేసిన ఉదంతాలు ఉన్నా యి. అదృష్టవశాత్తు మనుషులపై ఎక్కడా దాడి జరగలేదు. పెంపుడు జంతువులపై చిరుత దాడి చేసినప్పుడు అటవీశాఖ అధికారులు తూతూ మంత్రంగా గ్రామాలలో పర్యటించడం తప్ప చిరుత పులిని అడవి వైపు మళ్ళించడంలో విఫలమవుతున్నారు. ఈ విషయం పై పలుమార్లు గ్రామస్తులు, అధికారుల మధ్య వాగ్వాదం కూడా జరిగింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని చిరుత పులుల బారి నుండి తమ పెంపుడు జంతువులను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## మే 4న అనంతపురంలో మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభ

### -మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మే 4వ తేదీన మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) ఆధ్వర్యంలో అనంతపురంలోని మాసినేని గ్రాండ్ పంక్షన్హాల్లో జరిగే మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభకు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని సమాఖ్య జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మాదిగ ఉద్యోగులను సమీకరించడంతో భాగంగా ఉరవకొండ పట్టణంలో ఆదివారం ఎంఈఎఫ్ జిల్లా గౌరవ సలహాదారు సాకే భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు శంకర్ మాట్లాడుతూ మాదిగ సామాజికవర్గానికి చెందిన మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నందికొట్కూర్ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైనందున వారిని అభినందిస్తూ సన్మానించడం జరుగుతుందన్నారు. ఇటీవల ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడు మాదిగలకిచ్చిన హామీ నెరవేర్చడంలో భాగంగా ఎస్సీ వర్గీకరణ అమలుకోసం ఆర్డినెన్స్ జారీ చేసినందుకు ఆయనకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, ప్రధాన కార్యదర్శి వై.అశోక్కుమార్, అనంతపురం నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, ఉరవకొండ ఎంఈఎఫ్ నాయకులు మీనుగ భాస్కర్బాబు, వంశీ, రామకృష్ణ, అశోక్, ఆదినారాయణ, ఓబులేసు, ప్రసాద్బాబు, వన్నప్ప, లాల్ప్రసాద్, డేవిడ్, రాజు, ఆది, సంపత్కుమార్, ఓబన్న తదితరులు పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న మాదిగ ఉద్యోగుల సమాఖ్య

## కారు ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన ఎడ్లబండి

### - పలువురికి గాయాలు ఆసుపత్రికి తరలింపు

అగళి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని రామాపురం సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో ఎడ్లబండి నుజ్జునుజ్జు అయింది. మూగ జీవాలకు కూడా గాయాలు అయ్యాయి. హనుమంతరాయ, రత్నమ్మ, యోగి తదితరులకు తీవ్ర రక్తగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స తీసుకుంటున్నారు. మరో వ్యక్తికి స్వల్ప గాయాలు అయినట్లు తెలిసింది. నూతనంగా హైవే రోడ్డు నిర్మించడం, సరిగా రోడ్డు నిబంధనలు తెలియకపోవడంతో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు భద్రతపై,రోడ్డు నిబంధనలపై తరచూ అవగాహన కార్యక్రమాలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## 375 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

గుంతకల్లు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త


నాటుసారా నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నవోదయం-2.0 లో భాగంగా ఆదివారం మండల పరిధిలోని గుండాల తండా గ్రామ పరిసర ప్రాంతాల్లో నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ సిఐ జి.శివసాగర్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 375 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 20 లీటర్ల నాటు సారా, 110 కిలోల బెల్లంను సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. వీరికి బెల్లం సరఫరా చేసిన ఓ వ్యాపారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ వెంకటేశం, హెడ్ కానిస్టేబుల్ గోపాల్నాయక్, ఫకురన్న, ఎం.వెంకటేష్, ఇసిలు బాబ్జి, శామ్యూల్, సురేష్, నాగరాజు, సుగుణ, శైలజ పాల్గొన్నారు.

## నేటి నుండి వేసవి విజ్ఞాన ఉచిత శిక్షణా శిబిరం

గుంతకల్లు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

సోమవారం నుండి ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో విద్యార్థిని, విద్యార్థుల కు వేసవి విజ్ఞాన ఉచిత శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గ్రంథాలయ అధికారి పి.కమ్మన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుండి జూన్ 6 వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్క్రాఫ్ట్, స్పోకెన్ ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్ టిప్స్తో పాటు పలు రకాల కథలు చెప్పనున్నట్లు తెలిపారు. 8 నుండి 15 సంవత్సరాల లోపు విద్యార్థిని, విద్యార్థులు ఈ శిక్షణా శిబిరంలో పాల్గొనవచ్చన్నారు. విపరీతమైన ఎండల నేపథ్యంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకతను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి ముగింపు రోజు ప్రోత్సాహక బహుమతులు అందచేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9440501188, 7337373985కు సంప్రదించాలని ఆయన కోరారు.

## మూగజీవాలకై నీటి తొట్టెలు ఏర్పాటు



నీటి తొట్టెలను ఏర్పాటు చేసిన దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండు వేసవి దృష్ట్యా మున్సిపల్ పరిధిలో మూగజీవాలకు దాహార్తిని తీర్చేందుకే అధికారులు పలు ప్రాంతాల్లో నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ జబ్బార్మియా మాట్లాడుతూ మూగజీవాలు, పక్షుల మనుగడకై చెట్ల కింద తొట్టెలను ఏర్పాటు చేశామన్నారు. ఈ మేరకు ప్రజలు సైతం సహకరించి మూగజీవాల సంరక్షణకు చేయూతనివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వేర్వేరు సంఘటనల్లో ఐదుగురికి గాయాలు

గుత్తి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

గుత్తి పట్టణంతోపాటు బాచుపల్లి గ్రామంలో జరిగిన వేర్వేరు సంఘటనల్లో ఐదుగురు గాయాల పాలయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని చెర్లోపల్లికాలనీలో స్వల్పవివాదం కారణంగా ఇరువర్గాలు ఘర్షణకు పాల్పడ్డా రు. ఈసంఘటనలో నారాయణమ్మ, లక్ష్మీనారాయణ, మరోవర్గానికి చెందిన సుబాన్, నబీలు గాయపడ్డారు. బాచుపల్లి గ్రామంలో రంగనాయకులు అనే వ్యక్తిపై మద్యం మత్తులో ఇరువురు బీరు బాటిల్తో దాడికి పాల్పడగా అతను గాయపడ్డాడు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ సంఘటనలపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

## ఘనంగా పూర్వ విద్యార్థిని విద్యార్థులు అపూర్వ కలయిక



గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు

తాడిమర్రి ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)

తాడిమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యన భ్యసించి అనేక రంగాలలో స్థిరపడ్డ 1999 2000, సంవత్సరానికి సంబంధిం చిన పూర్వ విద్యార్థులందరూ ఆదివారం తాడిమర్రి జిల్లా పరిషత్ హై స్కూల్లో కలుసుకుని తమ అనుభవా లను అనుభూతులను పంచుకొని ఒకరినొకరు ఆప్యాయంగా అభినందించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అప్పటి పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చదువుకుంటున్న రోజుల్లో తమ తోటి విద్యార్థినీ విద్యార్థులతో ఆనందంగా గడిపిన రోజులు జీవితాంతం గుర్తుండిపోతాయని ఆ రోజులు మళ్లీ మళ్లీ రావాలని కోరుకుంటున్నామని అన్నారు. తమ కుటుంబ సభ్యులు ఎక్కడున్నా సుఖశాంతులతో జీవించాలని ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకోవాలని ఆరోగ్యపరంగా, ఆర్థికంగా, ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ తోటి స్నేహితులకు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్దామని కోరారు.



కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## చిప్పగిరి లక్ష్మీనారాయణ దారుణహత్య హేయమైన చర్య

### -డీసీసీ ఉపాధ్యక్షులు బ్యాళ్ళ శివప్రసాద్

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



డీసీసీ ఉపాధ్యక్షులు బ్యాళ్ళ శివప్రసాద్

ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చిప్పగిరి లక్ష్మీనారాయణ దారుణ హత్య హేయమైన చర్యని డీసీసీ ఉపాధ్యక్షులు బ్యాళ్ళ శివప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ చిప్పగిరి లక్ష్మీనారాయణ ప్రయాణిస్తున్న కారును గుంతకల్లు సమీపంలో టిప్పర్తో ఢీకొట్టి దారుణంగా హతమార్చడం పిరికిపందుల దుశ్చర్యకు పరాకాష్ట అన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన దుండగులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్లో రోజుకో డబుల్ మర్డర్ జరుగుతోందని రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయనడానికి ఈ హత్య మరొక ఉదాహరణ అని ఆయన అన్నారు.

04ATP27_04ATP27.qxd 27-04-2025 PM 10:39 Page 1



## భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



విద్యార్థిని ప్రతిభను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్



విద్యార్థినికి పుష్పగుచ్ఛం అందచేసి అభినందిస్తున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

అంధ, అనాధ బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆకాంక్షించారు. ఆదివారం అనంతపురం నగరం లోని ఆర్టీఒ కార్యాలయం రోడ్డులో వున్న మీనాక్షి సమ్మిళిత వికాస కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సందర్శించారు. ఈ సంస్థలో చదువు తున్న అంధ మరియు అనాధ బాలికల క్షేమ సమాచారాలను, అన్ని సదుపా యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల వెలువడిన ఇంట ర్మీడియట్ ఫలితాల వివరాలను జిల్లా కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డు తూ మీనాక్షి సమ్మిళిత వికాస కేంద్రం సంస్థ ద్వారా లబ్ధి పొం దుతున్న బాలికలను అభినందిస్తూ, వారు ఇంకా భవిష్యత్తులో మంచి స్థాయి కి చేరుకోవాలన్నారు. ఈ సంస్థ చేస్తున్న సేవలను అభినందిస్తూ మరిన్ని సేవలు ఈ సమాజానికి అందించాలని కోరారు. ఈ సంస్థకు ప్రభుత్వం తర ఫున, జిల్లా యంత్రాంగం తరఫున ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రది ంచిన వెంటనే వారికి తగురీతిలో సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. సంస్థ కోరిన విధంగా వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు భవన నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించడం జరుగుతుందన్నారు. వారం రోజులలోపు ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఒ కేశవనాయుడు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారి వినోద్, సంస్థ నిర్వాహకులు రవికాంత్ రమణ, టీచర్ వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించాలని ప్రధాన మంత్రికి లేఖ

### -జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్



నాగమల్లి ఓబులేష్

ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తున్న ఆర్డీటీ (రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు) సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించాలని జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ కోరారు. ఈ విషయమై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకు లేఖ రాసినట్లు ఆదివారం ఆయన విలేఖరులకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఒక నిపుణుల కమిటీను ఏర్పాటుచేసి ఉమ్మడి జిల్లాలోని 63 మండలాల్లో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్డీటీ సంస్థ ప్రజలకు చేసిన, చేస్తున్న సాయం, ఉపాధి కల్పన, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించా లన్నారు. దివ్యాంగ పిల్లల కోసం నిర్మించిన పాఠశాలలు, వారి అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు పరిశీలించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలు నిర్మాణం, హరిజన, గిరిజన, బీసీ వర్గాలకు చెందిన రెసిడెన్షియల్ పాఠశాలల్లో తరగతి గదులు, డార్మెంటరీలు, భోజనశాలలు, ఆడిటోరియంలు, క్రీడా మైదానాలు, పరికరాలు లాంటి ఎన్నో సౌకర్యాలను కల్పించారన్నారు. వర్షపునీటిని ఒడిసిపట్టి సద్వినియోగం చేసుకోవడానికి గ్రామాల్లో చెక్ డ్యాంలు, ఇంకుడు గుంతలు, కొండలు, గుట్టల్లో మొక్కల పెంపకం, కాలువలు, కుంటలు, చెరువులకు మరమ్మతులు, నిరుపేదలకు పక్కా ఇళ్లు, కమ్యూనిటీ భవనాలు, వికలాం గుల భవనాలు, వారికి సమకూర్చిన పరికరాలు, పేద విద్యార్థులకు మెరుగైన ఉన్నత విద్యకు ప్రోత్సా హం, క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి ఉచిత శిక్షణకై అనంతపురంలో క్రీడా ప్రాంగణం, రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలు పంపిణీ, బోర్ల ఏర్పాటు, పాడి రైతులకు పశువుల పం పిణీ, మెరుగైన ఉచిత వైద్యం కోసం బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కణేకల్లు క్రాస్‌లో ఆసు పత్రులు నిర్మాణాలను పరిశీలించారు. రైతులను సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లించడం కోసం చేపట్టి కార్యక్రమాల తో ఉమ్మడి జిల్లాలో పండ్ల తోటలు, కాయ గూరలు, చిరుధాన్యాల ఉత్పత్తి పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులై పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తుం డటంతో నేడు పేదింటి బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, పోలీ సులు, సైనికులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉద్యోగాలు సంపాధిం చుకొం టున్నారన్నారు. వికలాంగ క్రీడల్లో అనేకమంది ప్రపంచ స్థాయిలో పతకాలు సాధిస్తున్నారని అన్నారు. విపత్తులు, కరువు విలయ తాండవం చేసిన సమయాల్లో మేమున్నామంటూ సాయం అందిస్తూ, కళలు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు తమవంతు కృషి చేస్తోంద న్నారు. ఇలాంటి బృహత్తరమైన సేవలకు ఆటంకం కలుగకుండా ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా కొనసాగడానికి ప్రతిఒక్కరం గళంవిప్పి ఎఫ్‌సీఆర్‌ఏ పునరు ద్ధరించేలా కృషి చేయాల్సి ఉందని నాగమల్లి ఓబులేష్ పేర్కొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

### - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందచేయాలని సూచించారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్ మెంట్‌ను వాట్సాప్‌లో పంపిస్తున్నా మని, ఎండార్స్ మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ వారి అడ్రస్సుకు పంపిస్తున్నా మన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాల న్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పార్టీ బలోపేతంపై దృష్టి సారించండి

### - కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇస్తాం - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత



అనంతను సన్మానిస్తున్న రహీం



అనంతకు మొక్కను అందిస్తున్న రామాంజుల రెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలనిఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైఎస్ఆర్‌సిపి నగర విభాగం కార్యదర్శిలుగానియమితులైన రామాంజులు రెడ్డి రహీం, అల్తాఫ్‌లు వేరువేరుగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని కలిసి సన్మానించి నగర కమిటీలో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీ పదవుల్లో అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని వాటిని ఆయా వర్గా ల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు .ఆయా కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థినీ మైథిలి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### - ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి - 'పది'లో 592 మార్కులను సాధించిన విద్యార్థినీ మైథిలికి ఎంపీపీ భోగాతి అభినందన



విద్యార్థినీ మైథిలికి బహుమతిని అంద జేసి అభినందిస్తున్న ఎంపీపీ భోగాతి

పామిడి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

విద్యార్థినీ మైథిలి మరింత రాణి ంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. గుత్తి మహర్షి దయానంద గురుకుల పాఠశాలలో విద్యనభ్యశిస్తున్న 'పది'లో 592 మార్కులను సాధించిన తన కారు డ్రైవర్ శివప్రసాద్ కుమార్తె విద్యార్థినీ మైథిలికి ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈమేరకు పామిడి వైసీపీ నాయకులు ఖాధర్‌పేట బైపిరెడ్డి, నీలూరు రమణారెడ్డి, తంబళ్ళపల్లి వెంకట్రామిరెడ్డి, ఎద్దులపల్లి వెంకట్రా మిరెడ్డి (దేవుడు), చంద్రశేఖర్‌రెడ్డి, ప్రదీఫ్ లతో కలిసి ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి ఆదివారం శివప్రసాద్ ఇంటికి చేరుకుని విద్యార్థినీ మైథిలికి బహుమతిని అందజేస్తూ పస్తక పఠనంతోనే మానవ మేధస్సు అభివృద్ధి చెందుతుందని తెలియజేస్తూ నువ్వు బాగా చదువుకుని భవిష్యత్తు లో మరిన్ని విజయాలను సొంతం చేసుకుంటూ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి గుర్తింపును తీసుకుకొచ్చి సమాజాభివృద్ధికి పాటు పడుతూ దేశాభివృ ద్ధిలో బాగసామ్యం కావాలని ఆమెకు సూచించారు. ఓనరై న ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి ఇంటికి వచ్చి కుమార్తె మైథిలిని అభినందించి బహుమతిని అందజేయటం పట్ల డ్రైవర్ శివప్రసాద్ ఆయన కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## మినర్వా విద్యార్థినికి సత్కారం



విద్యార్థినిని సన్మానిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

నగరంలోని అశోక్ నగర్‌లో ఉన్న మినర్వా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని రెనీల ప్రియ కలెక్టర్ వినోద్‌కుమార్ సత్కరించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలి తాల్లో పాఠశాలకు చెందిన రేనిలా ప్రియ 596 మార్కులు సాధించి జిల్లా లోనే ప్రథమ స్థానములో నిలిచి ంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆఫీ స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థి నిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్‌బాబు, మినర్వా స్కూల్ కరస్పాండెంట్ భాస్కరరెడ్డి, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీని బలోపేతం చేయండి

### - కార్యకర్తల సమావేశంలో జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు



నియోజకవర్గ నాయకులను సన్మానిస్తున్న జనసైనికులు

పామిడి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ప్రజాసమస్యల పరిష్కారాని కి కృషి చేస్తూనే పార్టీని మరింత బలోపేతం చేయాలని జనసేనపార్టీ నియోజకవర్గ నా యకులు పూల రమణ, జీవన్, బాలాజీ, పవన్, గోపి, బాబు, సుభాన్ ఆపార్టీ శ్రేణు లకు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ నాయకులు కత్రిమల సుబ్బు ఆద్వర్యంలో ఆదివారం పట్టణంలో ఆపార్టీ కార్యాకర్తల సమావేశాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ చారిత్రా త్మకం అన్నారు. సినిమా రంగంలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదిం చున్న పవన్‌కళ్యాన్ జనసేం ˇపార్టీని స్థాపించి కార్యకర్తల సంక్షేమానికి పాటుప డుతూనే రాజకీయాల్లో అపారమైన అనుభవాన్ని ఘడించారని తెలిపారు. టిడిపి, బిజేపి, జనసేన పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూనే నరేంద్రమోదీ, చంద్రబాబు నాయు డులతో కలిసి ఎన్డీఏ కూటమి విజయంలో కీలకంగా వ్యవహరించి దేశం గర్వించదగ్గ నాయకుల్లో ఒకరిగా నిలువటం శుభపరిణామం అన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా గ్రామీణాబి ృద్దే లక్ష్యంగా ముందుకెళ్తున్న పవం ˉకళ్యాన్ మంచి పరిపాణాద్యక్షుడుగా అందరి మన్ననలను పొందుతుండటం గర్వి చదగ్గ విషయం అంటూ జనసేనపార్టీని నమ్ము కున్న వారికి తగిని గుర్తింపు లభిస్తుందని పార్టీలో అందరూ సమానమేనని ఇక్కడ కుల మత వర్గాలకు తావులేదని మీరంతా పవన్‌కళ్యాన్ లక్ష్యానికి అనుగుణంగా పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అనంతరం జనసేన పార్టీ నియో జకవర్గ నాయకులు పూల రమణ, జీవన్, బాలాజీ, పవన్, గోపి, బాబు, సుభాం లను జనసైనికులు ఘనంగా సన్మానించారు. ఈసమావేశంలో ఆద్వకేట్ సతీష్, జనసేనపార్టీ మండల ఉపాద్యక్షులు శరత్, ప్రధాన కార్యదర్శులు జగదీష్, షేక్షావలి, సం యుక్త కార్యదర్శి లాలు, నాయకులు వడ్డే రాము ఖాజావలి, రామాం జనే యులు, ఆశోక్, రాముదు, సిద్దయ్య, సమీర్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధిపై ప్రధాని మోదీ పర్యటనలో స్పష్టమైన ప్రకటన చేయించండి

### - రాష్ట్రప్రయోజనాల కన్నా రాజకీయ ప్రయోజనాలు ముఖ్యమా.. చంద్రబాబు

### - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

అమరావతి పున:నిర్మాణ ప్రారంభానికి రాష్ట్రానికి వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రాష్ట్ర ప్రయోజనాలపై స్పష్టమైనప్రకటనను సీఎం చంద్రబాబునాయుడు చేయించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..2014లో ఇదే ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రాజధాని నిర్మాణానికి ఫౌండేషన్ వేయించి 2019 ఎన్నికల నాటికి మోదీ ఏమీ చేయలేదని పొత్తును కూడా వీడారని గుర్తు చేశారు. తిరిగి మొన్నటి ఎన్నికల్లో బిజెపితో చంద్రబాబునాయుడు పొత్తుపెట్టుకుని నేడు మరోమారు అమరావతి నిర్మాణం పేరిట రప్పిస్తున్నారని, గతంలో చేయని అభివృద్ధి నేడు ఏమైనా చేయిస్తారా అని ప్రజలకు స్పష్టంగా సమాధానం చెప్పాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైం దని ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఉందా అన్న స్థితికి కూటమి ప్రభుత్వంలో తీసుకెళ్లారని విమర్శించారు. మాటలకే అభివృద్ధి సంక్షేమాన్ని చెబుతున్నారు తప్పా ఆచరణలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో పింఛన్లు తప్పా ఏ ఒక్క హామీని నిలుపుకోలేక పోతున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే చంద్రబాబునాయుడుకి ముఖ్యమన్న రీతిలో వ్యవహరి స్తున్నారని విమర్శించారు. గతంలో రాజధాని నిర్మాణం కోసం 58 వేల ఎకరాలు తీసుకున్నారని, తిరిగి ఇప్పుడు 44 వేల ఎకరాలు కావాలం టున్నా రని చంద్రబాబునాయుడు పరిపాలన చేస్తున్నాడా, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు తీసుకొస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు పరిశ్రమలు ఏమో కానీ ఊరూరా బెల్టు షాపులను తీసుకొచ్చారని హామీ ఇచ్చారు. 99 లకే మద్యంతోపాటు 99 పైసలకే కోట్ల విలువైన ఎకరా భూమిని మాత్రం అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత చంద్రబాబునాయు డుకు మాత్రమే దక్కిందని ఎద్దేవా చేశారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని, ప్రజా సమస్యలను పూర్తిగా పక్క పెట్టారని, ఇప్పటికైనా కూటమి నేతలు ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివా సరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు, కార్పోరేటర్ చంద్రమో హన్‌రెడ్డి, సాంస్కృతిక విభాగం నగరాధ్యక్షులు కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐదు ఇళ్లల్లో చోరీలు

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసాలు వుంటున్న ఇళ్లలో దొంగతనాలు జరిగాయని బాధితురాలు నీలిమ ఫిర్యాదు చేసినట్లు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ శాంతిలాల్ తెలిపారు. బాధితురాలు నీలిమ అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో స్టాఫ్‌నర్సుగా విధులు నిర్వహిస్తోంది. ఆమె సొంత పనిమీద భర్తతో కలిసి తన కుమార్తెతో హైదరాబాదుకు వెళ్లినట్లు పోలీసులకు తెలియచేశారు. తమ పక్క ఇంటిలో నివాసం వుంటున్న శ్రీవాణి అనే మహిళ ఫోన్ చేసి మీ ఇంటి తలుపులు పగలగొట్టి వున్నాయని వెంటనే మీ బంధువులు ఎవరైనా వుంటే ఇంటిని చెక్ చేసుకోమని తెలిపినట్లు నీలిమ పోలీసులకు తెలియచేశారు. వెంటనే సమీపంలో వున్న వారి బంధువులు వెళ్లి చూడగా ఇంటిలో సామాన్లన్నీ చిందరవందరగా పడి బీరువాలు పగులగొట్టినట్లు చెప్పారు. ఇంటిలో పెద్ద మొత్తంలో డబ్బులు, బంగారం లేకపోవడంతో కేవలం 5 వేల రూపాయలు మాత్రమే దొంగలు తీసుకెళ్లినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. అదే ప్రాంతంలోని నివాసం వుంటున్న మరో నాలుగు ఇళ్లలో దొంగతనాలు చేయడానికి ప్రయత్నించగా వారికి ఏమి చిక్కలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్లాలని సిఐ శాంతిలాల్ ఆ ప్రాంత వాసులకు తెలియచేశారు. దొంగల కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టామని సిఐ తెలిపారు. అదేవిధంగా జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాడ్జ్‌లు, బస్టాండ్ ప్రాంతాలు, రైల్వే స్టేషన్ పరిధిలో ఎలాంటి దుష్టశక్తులు ప్రవేశించకుండా తనిఖీలు ముమ్మరం చేశామని ఆయన తెలిపారు. లాడ్జులు, డాబాల్లో మద్యం సేవించడానికి అనుమతించరాదని, ఎవరైనా అనుమతులకు అతిక్రమిస్తే కేసు నమోదు చేస్తామని యజమానులను సిఐ హెచ్చరించారు.

## ఆనందడోలికల్లో పూర్వవిద్యార్థులు

### - 42 ఏళ్ల తరువాత గురువులతో కలసి ఉబ్బితబ్బిబ్బు



పూర్వవిద్యార్థులు

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో అపూర్వసమ్మేళనం నిర్వహించారు. 42 సంవత్సరాల తరువాత విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు, మిత్రులు కలవడంతో వారి మోములో సంతోషం వెల్లివిరిసింది. వారి ఆనందానికి అవదులు లేకుండా 15 సంవత్సరాలు బాల బాలి కల్లా నిక్‌నేమ్‌లతో పిలుస్తూ నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచే సుకుని ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఈ మధుర ఘట్టాన్ని కుటుంబ సభ్యులతో కలసి సంతోషాన్ని అనభవించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై మల్లికార్జునరెడ్డి, డాక్టర్ భానుప్రకాష్‌లు హజర య్యారు. గురువులు రామ చంద్రారెడ్డి, జమాల్, బాబాఫక్రుద్దీన్‌లను దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ..42 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై మీతో కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుడు క్రొవ్వొత్తిలా కరుగుతూ వెలుగు ఇస్తాడో తోటి స్నేహితుడు కష్టాల్లో ఉన్నప్పుడు స్నేహధర్మాన్ని పాటించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్రం శ్రీనివాసరాజు, మహేశ్వర్‌రెడ్డి, ఎర్రదొడ్డెప్ప, ఓబులేసు, నాగరాజు, సూరి, గుత్తి మునెప్ప, ప్రసాద్, శ్రీనాథ్‌రెడ్డి, ఎస్‌పిఎల్ గొర్తుపల్లి బాష, నరసింహులు, సుశీల, సుభాషిణి, లక్ష్మి, ఇందిర, సావిత్ర, గిరిజ, గౌరి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం

### - ఎన్నికల హామీలో భాగంగా మత్స్యకారులకు అదనంగా నష్టపరిహారం అందజే ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన టీడిపి బెస్త నాయకులు



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని టిడిపి బెస్త సాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చేపల హరి కొనియాడారు. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని పదివేల రూపాయల నుంచి 20 వేలకు పెంచడంపై అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి బెస్త నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భ ంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి బెస్త సాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చేపలహరి మాట్లాడుతూ.. మత్స్యకారులకు వేట నిషేధ భృతి కింద 20 వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని ఆనందం వ్యక్తం చేశారు. కష్ట కాలంలో మత్సకారులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర నాయకుడు కుల్లాయప్ప, బెస్ట్ సాధికార కమిటీ సభ్యుడు షణ్ముఖ, సింగనమల నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు బెస్త నారాయణస్వామి, అనంతపురం పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి బెస్త పవన్, బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యోజన అధ్యక్షుడు మేక జస్వంత్ వ్యాస్, టిడిపి నాయకులు బెస్త వెంకటేష్, బెస్త నారాయణస్వామి, బెస్త అశోక్, బెస్త శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శారీరక లోపం సాహిత్య రచనలకు అడ్డు కాదు

### - ఆచార్య జి.బాలసుబ్రమణ్యం



పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం

అనంతపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త బ్యూరో

శారీరక లోపం సహిత రచనకు అడ్డు కాదని స్వాతి చినుకు నవలా రచయిత పీజీల వెంకటేష్ నిరూపించారని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ఆచార్యులు బాలసుబ్రమణ్యం అన్నారు. తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ నిర్వాహణలో స్థానిక ఉపాధ్యాయ భవన్ నందు పీజీ వెంకటేష్ రచించిన స్వాతిముత్యం నవల, మన ప్రభుత్వాధి నేతలు సంయుక్త సమాచార గ్రంథం పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది తెలుగు వెలుగు సంస్థ టీవీ రెడ్డి వక్తలను ఆహ్వానించగా ఎస్కేయూ ఆచార్య ఏవి రమణ అధ్యక్షత వహించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందే ఇటీవల పెహల్గాంలో ఉగ్రవాద దాడిలో ఆశువులుబాసిన మృతులకు నివాళులర్పి ంచారు. ఉగ్రవాదాన్ని ఖండించాలి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. అనంతరం సభాధ్యక్షులు మాట్లాడుతూ.. పుస్తకం రాయడం హస్తభూషణమే కాదు, మనో భూషణం, మేధోభూషణం అని వెంకటేష్ రుజువు చేశారని అన్నారు. పుస్తక సమీక్షకులు డా"తూముచెర్ల రాజారామ్ మాట్లాడుతూ.. రచయిత స్త్రీల పట్ల స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండడం వలన రచయిత "స్వాతి చినుకులు" నవల రాయగలిగారని, అలాగే "మన ప్రభుత్వం నేతలు" పుస్తకంలో నేతలు రాష్ట్రాలు సంక్షిప్త సమాచార గ్రంథంగా వెలువడడం అభినందనీయమని అన్నారు. అతిథులు విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్ రంగస్వామి ఆర్ట్స్ కాలేజ్ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ అంకె శ్రీనివాస్, జిరాసం అధ్యక్షులు కొత్తపల్లి సురేష్, ట్రిని టీ మానసిక వికలాంగుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజమణి మాట్లాడుతూ రచయిత శ్రీ స్వభావాన్ని ఆవేదనను అర్థం చేసుకున్నాడు కనుకనే స్వా తి చినుకు నవలను చాలా బాగా రాశారని శరీరానికి అంగవై కల్యం ఉన్న మెదడు చురుగ్గా పనిచేస్తున్నదని అందుకే ఇప్పటికే మూడు పుస్తకాలు రాయగలిగారని రచయితను అభినందించారు ఈ సందర్భంగా డాక్టర్ ఎంకే రామలింగయ్య గోశాల నారాయణస్వామి ఆలపించిన ఉద్దీపన గీతాలు సభికులను ఉత్తేజ పరిచాయి. కార్యక్రమంలో జిరసం నాయకులు డా"జెన్నే ఆనంద్ కుమార్, మధుర శ్రీ, వన్నప్ప, ఉమర్ అలీషా పీఠం అధ్యక్షులు రియాజుద్దీన్, మానవతా రక్తదాతల సంస్థ కన్వీనర్ అమర్నాథ్ రెడ్డి, శంకరరెడ్డి, ప్రసాద్, గుడిపాటి సూర్యం, కేఎల్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వర ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్



అభ్యర్థులకు ఇంట ర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

రాప్తాడు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ కళాశాలలో ప్లేస్మెంట్ విభా గం ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకి ప్లేస్మెంట్ డ్రైవ్ ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ వీ.బీ.ఆర్.శర్మ, చైర్మన్ బీ.వీ.క్రిష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవింద్రరెడ్డి తెలిపారు. ఇందులో ఎంబ్రిజాన్ టెక్నాలజీస్ వారు తమ విద్యార్థులు 30 మందిని ఎంపిక చేసుకోవడం ఆనం ద దాయకం అని కళాశాల ఎం.డీ వెన్నెపూస రమా కాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ డా.టి.విష్ణువర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓవీ వెంకట శివారెడ్డి, ప్లేస్మెంట్ విభాగాధిపతి డాక్టర్ రాజెష్, ఉపాధ్యాయులు, విదా ్యర్థులు పాల్గొన్నారు